నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం ఫిబ్రవరి 23, 2024 www.navatelangana.com
1

అభివృద్ధినీ ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మేధావులదే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



దేశంలో మార్పులు అభివృద్ధిని ప్రజలకు చెప్పవలసిన బాధ్యత, ఆదిశగా నడిపించాల్సిన బాధ్యత మేధావుల పై ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ అన్నారు. గురువారం బీజేపీ జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణ తో కలసి విజయ సంకల్ప యాత్ర లో భాగంగా మహబూబ్ నగర్ లోని వీవీ కన్వెన్షన్‌లో పార్లమెంట్ పరిధి లోని బీజేపీ సాను భూతిపరులు మేధావులతోతో ముఖాముఖి నిర్వహించారు. మీరంతా ఆలోచించి ఓటయాలనీ కోరారు. పదేళ్ల లో మోదీ ఆధ్వర్యంలో దేశం సాధించిన ప్రగతి ఏంటో అందిరికి తెలుసునని వారు అన్నారు. కరోనా పరిస్థితుల్లో దేశ ప్రజలకు ఆదుకున్న ఘనత ప్రధాని మోదీ దే వారు గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

న్యాయవాదుల పరస్పర సహకార సంఘం అధ్యక్షుడిగా ఆనంద్ రావు

నవతెలంగాణ-మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ జిల్లా న్యాయ వాదుల పరస్పర సహకార సంఘం అధ్యక్షులుగా ఆనంద రావు ఎన్నికైనట్లు జిల్లా కోశాధికారి సతీష్ కులకర్ణి తెలిపారు. గురువారం జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన ఎన్నికలలో 518 ఓట్లకు గాను 331 ఫోన్ కాగా ఆనందరావు వర్గం ఎన్నికై నట్లు వారు తెలిపారు. ఉపా ధ్యక్షులుగా 2, కోశాధి కారిగా సతీష్ కులకర్ణి తోపాటు 6 మంది డైరెక్టర్లను ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఈ ఎన్నికైన వారు సంవత్సరం పాటు పదవిలో కొనసా గుతారని న్యాయవాదుల మధ్య వస్తున్న విభేదాలు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఇసుక ఫిల్టర్ల ధ్వంసం



నవతెలంగాణ-హన్వాడ

మండల పరిధిలోని కారంతండాలో గురువారం తహసీల్దార్ కిష్ట నాయక్, ఎస్ఐ వెంకటేష్ ఇసుక ఫిల్టర్లను ధ్వంసం చేశారు. కొంతమంది ఫిల్టర్ల ద్వారా ఇస్కాన్ తయారు చేస్తున్నారా సమాచారం తెలుసుకున్న అధి కారులు ధ్వంసం చేశారు. అక్రమంగా ఇసుక ఫిల్టర్ల ద్వారా ఇస్కాన్ తయారు చేస్తున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఎవరైనా ఇసుక ఫిల్టర్ల ద్వారా తయారు చేసినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు

రాష్ట్ర వక్ఫ్ బోర్డుచైర్మన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబ్ నగర్



హైదరాబాదులో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన సయ్యద్ అజ్మతుల్లా హుసైనిని జిల్లాకు చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లింగం నాయక్, జిల్లా ఎన్ఎస్ యుఐ మహమ్మద్ అవెజ్అహ్మద్,నసీరుద్దీన్, సత్యనారాయణ లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. జిల్లాలో వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని కోరారు.

ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదువుకోవాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



వస్తున్న పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని చదువు సాగించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం గిరిజన విద్యార్థి సంఘం నిర్వహి ంచిన వ్యక్తిత్వ వికాస సదస్సు లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుకునే సమయంలో సెల్ ఫోన్.. సినిమాలు వంటి అంశాలపై దృష్టి పెట్టవద్దని కోరారు. చదువుకునే పిల్లలకు తల్లి తండ్రులు సెల్ ఫోన్లు ఇవ్వవద్దని కోరారు. చాలా మంది సామాజిక మాధ్య మాలు, సెల్ ఫోన్‌లో ఆటలపై దృష్టి సారించి చదువుని నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. సినిమాలు, టీవీ , సెల్ ఫోన్ కి చదువుకునే సమయంలో దూరం పెడితే అనుకున్నా లక్ష్యం చేరుకునే అవకాశ ముందన్నారు. ఇతర పిల్లలతో తలిదండ్రులు వారి పిల్లలను పోల్చవద్దని, వారిలో ఉన్న ఆసక్తి గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. పెద్దగా అయిన తరువాత తల్లిదండ్రులని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. చాలా మంది చదివించి ఉన్నత స్థానాలకు తీసుకువచ్చిన తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసి అనాథ ఆశ్రమాలలో పెడుతున్నారని, ఎవరు ఇలా చేయవద్దని చెప్పారు. పది మందికి సహాయ పడటం తో పాటు సహాయం చేసిన వారిని మరిచిపోవద్దని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్న మహబూబ్ నగర్ అభివృద్ధి గురించే ఆలోచన చేస్తామని తెలిపారు. అబద్ధలు..అసత్య ప్రచారాలు ఒకసారే జనం నమ్ముతారు.. తరువాత నిజం తెలుసుకొని మా వెంట ఉంటారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమం లో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం గోడపత్రిక ఆవిష్కరణ




మహబూబ్‌నగర్ : రాజకీయ పార్టీల జెండాలు వేరైనా బీసీలను రాజకీయంగా అణిచివేయడంలో అన్ని పార్టీల ఎజెండా ఒకటేనని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. గురువారం దేవరకద్ర మండల కేంద్రంలోని ఆటో స్టాండ్ దగ్గర అడిగితే వచ్చేది శూన్యం పోరాడితేనే రాజ్యాధికారం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీల జెండాలు వేరైనా బీసీలను రాజకీయంగా అణచి వేయడంలో అన్ని పార్టీల ఎజెండా ఒకటేనని అందులో భాగంగానే, చట్టసభలలో బీసీలకు జనాల దామాషా ప్రకారం భాగస్వామ్యం కల్పించకుండా అగ్రకుల పాలకులు అడుగడుగునా అడ్డుకుంటున్నారని వారు మండిపడ్డారు. మహబూబ్ నగర్ పార్లమెంటు నియోజవర్గంలో 65శాతం కు పైగా బీసీఓటర్లు ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే పార్లమెంట్ సీట్ కేటాయించాలని బీసీ సామాజిక వర్గ ప్రజలు డిమాండ్ చేశారు.అగ్రకుల రాజకీయ పార్టీలకు చెవికి ఎక్కడం లేదని మహబూబ్ నగర్ పార్లమెంటుసీటును రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ వ్యతిరేకినని మరోసారి నిరూపించుకున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా 34 సీట్లు కేటాయిస్తామన్నరేవంత్ రెడ్డి 22 సీట్లు కేటాయించి కాంగ్రెస్ పార్టీలోని బీసీలను రాజకీయంగా అణిచివేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్,బీజేపీ పార్టీలైన సామాజిక సోయి తో పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సీటును బీసీ సామాజిక వర్గానికి చెందినవారికే కేటాయించాలన్నారు. లేనియెడల బీసీ వ్యతిరేక పార్టీలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బీసీ శ్రేణులు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీసీసేన నాయకులు, గద్దె గూడెం రాజు, గొడుగు నర్సిములు, ఎద్ల రాజు, చెన్నయ్య, మల్లేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

సంకల్ప యాత్ర విజయవంతం

హన్వాడ : మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయసంకల్పయాత్ర రెండవ రోజు విజయవంతమైందని జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఏపీ జితేందర్ రెడ్డి శాంతి కుమార్ మిథున్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి శ్రీ వర్ధన్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో విజయసంకల్పయాత్ర నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి జరగాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ సీట్లు గెలిపించాలని సూచించారు. పాలమూరు ఎంపీ సీట్లు గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కానరాని మామిడిపూత

- ఉద్యానవనాలపై దృష్టి సారించని అధికారులు
- కౌలు రైతులకు మొదలైన కష్టాలు



నవ తెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉద్యానవన తోటల్లో మామిడి సాగు ముఖ్యమైనది. ముఖ్యంగా కొల్లాపూర్ బేనేశాన్ ప్రపంచ దేశాలలో మంచి ఆదరణ ఉంది. ఉద్యానవన తోటల్లో అత్యధిక మంది రైతులు కౌలుకు చెందినవారే. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఉద్యానవనాలను ఐదు ఆరు సంవత్సరాలకు ఒకసారి లీజుకు తీసుకుంటారు. ఐదు సంవత్స రాలలో ఏ ఒక్క సారి మామిడి దిగుబడి రాకపోయినా కౌలు రైతుకు కోలుకునే పరిస్థితులు ఉండవు. ప్రస్తుతం మామిడి తోటల్లో పూత నల్లగా మారడం, పూత రాలిపోవడం, పూతకు బూడిద తెగులు చుట్టు ముడుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు కొంత మేరకు పడిపోవడం ద్వారా తేనె మంచి ప్రభావం మరియు ,నల్ల తామర ఉధృతి మనకు తోటల్లో కనిపిస్తుంది. ముఖ్యంగా నెల రోజులపాటు పూత వస్తున్న దశలో మంచు కురవడం వలన పూత రాలిపోయింది. పూత ఒక మోస్తారులో నల్లగా మారి రాలిపోవడం, బూడిద తెగులు గమనించటం మరియు కొంత భాగం తేనె మంచు పురుగు ఉధృతి ఉండటం లేదా పూతను ఒక పేపర్ పై దులిపినప్పుడు పేను లాంటి నల్లటి తామర పురుగులను గమనించినట్లయితే మనకు తెగులు ఎలాగ ఉందో తెలుస్తుంది. తెగులు నివారణ కోసం థయోమిథాగ్జెమ్ 150 గ్రాములు హెక్సాకొనోజోల్ లీటరు ఒక ట్రాక్టర్ డ్రమ్ అనగా 500 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. పూత నల్లగా మారడం, బూడిద తెగులు గమనించడం మరియు తామర పురుగులు ఉధృతి కొంచెం అధికంగా ఉన్నప్పుడు పిప్రోనిల్ 40 శాతం ఈ మిడా క్లోపిడ్40 శాతం 150 గ్రాములు ం తుబికోనజల్ లేదా 250 గ్రాములు ఒక ట్రాక్టర్ డ్రమ్ అనగా 500 నీటిలో నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. పూత నల్లగా మారడం, బూడిద తెగులు మరియు నల్ల తామరలు ఉధృతి బాగా అధికంగా గమనించినట్లయితే 150 గ్రా ం హెక్సాకోనోజోల్ 1లీటరు లేదా నెటివో 250 గ్రాములు ఒక ట్రాక్టర్ రా మనగా 500 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. పైన సూచించిన మందులను మామిడి తోటలో ఉధృతిని లేదా తీవ్రతను బట్టి మాత్రమే పిచికారి చేసుకోవాలని సూచిస్తున్నారు.

కొల్లాపూర్ మామిడి కండంతరాలకు ఖ్యాతి ఊహించింది. ఈ ప్రాంత బెనిషాన్ అతి రుచికరంగా నాణ్యవంతంగా ఉంటుంది. ఈ ఏడాది వాతావరణం లో వచ్చిన మార్పుల వల్ల పూత. ఆశించిన స్థాయిలో రాలేదు.వాతావరణంలో తేమ తగ్గకపోవడం వల్ల మామిడి పూత విచ్చుకోవడం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ ప్రభుత్వపరంగా నాణ్యమైన పంట సాగు విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు ఉన్నాయి. మామిడి సాగులో ఎక్కువ మంది రైతులు కౌలు తీసుకొని సాగు చేస్తున్నారు. ఏడాది పూత రాకపోవడంతో కౌలు రైతులు నిలువునా మునిగే అవకాశాలు ఉన్నాయి. కొనఊపిరిలో ఉన్న ఉద్యానవన మామిడి రైతులను ఆదుకోవాలని పలు పార్టీలు రైతు సంఘాలు కోరుతున్నాయి.

కొన్ని తోటల్లో పూత పిందెగా మారి బటాని గింజ సైజులో ఉండి పిందే పసుపు రంగులోకి మారి రాలిపోవడం జరుగుతుంది. దీని నివారణకు13.0.45. 2.5 కేజీ ం ఫార్ములా -4. లేదా ఫార్ములా 6ు 2.5 కేజి ం ప్లానోఫిక్స్ 100 %ఎత్రీ% ఒక ట్రాక్టర్ డ్రం అనగా 500 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. అదేవిధంగా తోటలకు మొదటి రెండు సార్లు తేలికపాటి నీటి తడులను ఇచ్చుకోవాలి.ఆ తధనంతరం మాత్రమే పూర్తి స్థాయిలో నీటిని ఇవ్వాల్సి వస్తుంది. కాయ బటాని గింజ సైజులో ఉన్నప్పుడు సిఫారసు చేసిన మోతాదులో చెట్టు వయస్సును బట్టి, కాయ పెరగడానికి ఎరువులను ఇచ్చుకోవాలి.

కౌలు రైతులకు అందనీ సహకారం

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో లక్ష15, వేల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయి. 25 వేల ఎకరాలు ఐదు సంవత్సరాలలోపు వయసు ఉంటే మిగతావి 10 సంవత్సరాల పైబడి న తోటలు ఉన్నాయి. మామిడి తోటల మీద ఆధారపడి పదివేల మంది కౌలు రైతులు జీవనం సాగిస్తున్నారు. ఏడాది చలి అధికంగా రావడంతో ఆశించిన స్థాయిలో పూత రాలేదు. సగం మామిడి తోటలు పూత రాకుండానే ఆగిపోయాయి. 10 శాతం అయినా పూత రాకుంటే కవులు ఎలా చెల్లించాలో అర్థం కావడం లేదని కౌలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యానవన రంగానికి బ్యాంకులు సైతం సహకరించడం లేదు. పంట పెట్టుబడి రేట్టింపు ఉన్న పంట రుణాలలో వివక్ష చూపుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యానవన రైతులను ఆదుకోవడానికి ఒక వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టాలని పలు రైతు సంఘాలు కోరుతున్నాయి.

తేమశాతం చలి వల్లే పూత రాలేదు

నవంబర్ చివర్లో రావలసిన పూత జనవరి సగభాగం దాటిన ఆశించిన స్థాయిలో పూత రాలేదు. ముఖ్యంగా గాలిలో తేమ తగ్గితేనే పూత వస్తుంది. నవంబర్ చివర్లోనే తేమ తగ్గాల్సి ఉంది. ఏడాది ప్రకృతి సహకరించకపోవడం వల్ల చలి ఆలస్యంగా తీవ్రత అయింది. చలి ఆలస్యంగా రా తీవ్రం కావడం వల్ల మామిడి పూత విచ్చుకోలేదు. నవంబర్ లోని రైతులకు మామిడి దిగుబడి పెంచుకోవడానికి తగిన సలహాలు సూచనలు వ్యవసాయ కార్యాలయం ద్వారా సమాచారం ఇచ్చారు. ఇప్పటికైనా రైతులు పూత రాకముందే పిచికారి మందులను చల్లాలి తప్ప పూత వస్తున్న సమయంలో పిచికారి చేయరాదు. పూత సమయంలో పిచికారి చేస్తే పూతరాలి దిగుబడి మరింత తగ్గుతుంది.

పూత లేదు ఖాతా లేదు

నేను 50 ఏళ్లుగా మామిడి తోటలను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాను. పూత ఆలస్యంగా రావడం ఇదే మొదటిసారి. తోటలకు తేమ శాతం అధికంగా ఉంటేనే పూత వస్తుందని అధికారులు చెబుతున్నారు. వాతావరణం అనుకూలించక పూత రాలేదు. రైతులకు మాత్రం కౌలు చెల్లించడంలో ఎటువంటి రాజీ ఉండదు. ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలి.

కౌలు రైతు లక్ష్మయ్య, మహాదేవుని పేట బల్మూరు మండలం.

గత ప్రభుత్వ 100 కోట్లు పేపర్లో తప్ప చిల్లిగవ్వ ఇవ్వలే

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వం 100 కోట్లు మంజూరైనట్లు పేపర్లో తప్ప సిలిగువ్వ మహబూబ్ నగర్ మున్సిపాలిటీకి ఇవ్వలేదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో జరిగిన వార్షిక బడ్జెట్, పురపాలక సంఘం యొక్క సాధారణ సమావేశాల కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మహబూబ్ నగర్ మున్సిపాలిటీ బడ్జెట్ ను ఉన్నతంగా రూపకల్పన చేసారని ఆయన చెప్పారు.గతనాలుగు సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉన్న కాల నీలను, స్లామ్ ప్రాంతాలను గుర్తించి త్వరితగతిన అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. సమన్వయంతో పార్టీలకు అతీతంగా వార్డులలో అవ సరమైన మేర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి, పలు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కొన్ని లర్లను ఆయన సూచించారు. ఇప్పటికీ కొన్ని కాలనీలు పూర్తిగా అభివృద్ధికి దూరం అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పేదలు, దినసరి కూలీ పనులు చేసి బ్రతుకు తున్న పేదల కాలనీ లోని ప్రజల సంక్షేమా నికి కృషి చేయాలన్నారు. పేదల కాలనీ ల్లో సాని టేషన్ వ్యవస్థను ఆరోగ్య వ్యవస్థ పైన దృష్టి సారిం చాలని ఆయన సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి సంబంధించిన ప్రపోజల్‌ను ఇప్పటికే పంపించడం జరిగిందన్నారు.వీలైనంత త్వరలో మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ లను తీసుకుని కేంద్ర అర్బన్ డెవలప్మెంట్ మినిస్టర్ గారిని కలిసి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని, మహబూబ్ నగర్ కు అమృత్ పథకం కింద రావాల్సిన నిధులు కూడా తెచ్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కొన్ని కాలనీలు మాత్రమే అభివృద్ధి జరిగాయని, మీమీ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించి, కావాల్సిన అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో చేయాలని ఆయన సూచించారు. చాలా సంవత్సరాల తర్వాత వార్డుల సమస్యలను అధికారుల దృష్టికి, చైర్మన్ దృష్టికి, మా దృష్టికి తీసుకొని రావడం సంతోషంగా ఉంది అని, దీనిని బట్టి అభివృద్ధి లో సమతుల్యం లోపించింది అని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మున్సిపాలిటీకి వచ్చే ప్రతి పైసా సక్రమంగా ఖర్చు చేసేందుకు కౌన్సిల్ బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. న్యూ మోతినగర్, అంబేద్కర్ కాలనీ ల్లో పేదవారు నివసిస్తున్న బస్తీలు, కాలనీలు, స్లమ్ ప్రాంతాల్లో అభివృద్ధికి కలిసి సహకరించాలని ఆయన కోరారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో ప్రజలకు ఏఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి, ఈ ఒక్క సంవత్సరం చాలెంజ్‌గా తీసుకుని, మున్సిపాలిటీ ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు.నూతన పాలక వర్గం అందరి సూచనలను, సలహాలను తీసు కొంటుం దన్నారు. అందరూ కలిసి సమిష్టిగా కృషి చేసి, మహబూబ్‌నగర్ అభివృద్ధికి కృషి చేసి కలిసి కట్టుగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ ని రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలుపాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం 100కోట్లు ఇస్తున్నామని పేపర్లను ఇచ్చింది తప్ప, చిల్లీ గవ్వ కూడా మంజూరు చేయ లేదని ఆయన చెప్పారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని పోయానని, గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా మున్సిపాలిటీకి రావాల్సిన టాక్స్ ను వసూలు చేయాలని, మన మున్సిపాలిటీ టాక్స్ ను ఆధారంగానే ప్రభుత్వ నిధులు మంజూరు అవుతాయన్నారు. అందుకే పెండింగ్‌లో ఉన్న టాక్స్ ను వసూలు చేయాలని ఆయన సూచించారు. భవిష్యత్తు లో ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తే బాగుంటుందో, గత అను భవాలను దృష్టిలో ఉంచుకుని ఏలాంటి భేషజాలకు పోకుండా అభివృద్ధి కి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు తప్పకుండా అవసర ముంటుందన్నారు.కాబట్టి ఖచ్చితమైన ప్రణాళికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తే అభివృద్ధి కి సంబంధించి ఆర్థిక సహకారం అందుతుందని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి మౌఖిక ఆదేశాను సారం, ఈ సందర్భంగా 2024-25 సంవత్సరం లో కాంట్రాక్టర్ తైబజార్ వసూలు చేయరాదని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిఫల్ చైర్మెన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ మున్సిఫల్ కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మెన్ షబ్బీర్ అహ్మద్, బీఆర్ఎస్ కో.లీడర్ కట్టా రవికిరణ్, బీజేపీ కో.లీడర్ అంజయ్య, ఎంఐఎం కో.లీడర్ సాధుతుల్లా, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గోన్నారు.



'ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య'



నవతెలంగాణ - మిడ్జిల్

ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అనుభవాకినులైన అధ్యాపకులు చేత పాఠ్యాలు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో అధ్యాపకులు బోధిస్తారని పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో చేరాలని ప్రిన్సిపల్ వెంకటయ్య అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని చైతన్య భారతి హై స్కూల్, కస్తూర్బా పాఠశాల మిడ్జిల్ జిల్లా ఉన్నత పాఠశాల బోయిన్పల్లి జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులకు మిడ్జిలు ప్రభుత్వ కళాశాలలో చేరాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాల చేరే విద్యార్థులకు ఉచితంగానే పాఠ్యపుస్తకాలు ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని తెలిపారు. ప్రైవేటు కళాశాలకు దీటుగా మిడ్జిలు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు విద్య బోధిస్తారని విద్యార్థులకు సూచించారు. ప్రైవేటు కళాశాలలో అధిక ఫీజులు వసూలుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు భారం అవుతుందన్నారు. ప్రభుత్వమే ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా తన యొక్క లక్ష్యాలను ఎంచుకొని పరీక్షలు దగ్గిపడుతున్న సమయాన్ని వృధా చేయకుండా ఏకాగ్రతతో చదివి పదో తరగతిలో పదికి పది మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

గళం - గరళం

గళంలో అమృతం-గళంలో గరళం
సుసాధ్యమయ్యే జీవనానుభావాలే!
మనిషి మనోగతం బలహీన దౌర్బల్యాలు
అమృతం గరళంగా మారే మనోవికృతాలు
సత్యశోధన-ఆత్మ విమర్శ
కనుమరుగై అరణ్య రోదన
సత్యాన్ని అసత్యంగా
అసత్యాన్ని అందలమెక్కించే కుతర్కం
మానవ ప్రజ్ఞ - వికటిత మనోవికారం
పోటాపోటీ పెనుగులాట-
సత్యం హత్య పాలవుతుందా?
అసత్యం పురివిప్పి నాట్యమాడుతుందా?
అర్భకుల వాచాలత మ్రోగించే
కర్ణ కఠోర ఢమరుకం
ఎందరెందరి మస్తిష్కాల్లో
నాటే విష బీజాల చంచలత్వం
అసత్యాల పుట్టల్లో బుస కొట్టే
విష నాగుల స్వరాలు
కాల గ్రహణానికి బలైన నిష్ఠుర నిజాలు
ఎందుకీ ప్రయాస ?
ఎందుకీ తిరోగమన రాద్ధాంతాలు?
హింసోన్మాదం ప్రేరేపించే ప్రమాద ఘంటికలు
పరమ సత్యాల్ని పాతరేసే
స్వార్థం ఆయుధా గారాలు
భస్మీపటలమయ్యే జనజీవన ప్రశాంత జీవనం
ఉన్మాద మనోక్లేశాల్ని
హరించే హరుడెవ్వరు ?
సమాజ కల్లోలాల్ని నియంత్రించే విజ్ఞులెవ్వరు ?
(ఇటీవలి రాజకీయ వేదికలపై చర్చల నేపథ్యం)

కే లక్ష్మణ్ గౌడ్,
లుంబిని, మహబూబ్ నగర్
సెల్ :9704930509

జాతీయ హోదాపై డీకే, కిషన్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- ఇచ్చిన హామీలు అమలు చేయని వారు విమర్శించే హక్కు లేదు
- దేవరకద్ర ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎంఆర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదా ఇచ్చి తప్పిన ందున జిల్లా ప్రజలకు బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ క్షమాపణ చెప్పాలని దేవరకద్ర ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జై మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో మా ప్రభుత్వం వచ్చి మూడు నెలలు కూడా కాలేదని ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మా పాలనపై మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత పది ఏళ్ల క్రితం దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. ఈ వారంలోని మరో రెండు గ్యాస్ ఉచిత కరెంటు హామీలు అమలు చేస్తున్నట్లు స్వయాన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం ఆయన గుర్తు చేశారు. అగ్నిపత్ పథకంలో దేశానికి సేవ చేస్తున్న నిరుద్యోగులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. గత 15లలో పాలమూరు జిల్లాలో అభివృద్ధికి నోచుకోని ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ,బీఆర్ఎస్ డిపాజిట్లు గల్లంతవుతాయన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో 14 స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్మిల్లా అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన శివాలయం ప్రారంభం



అత్మకూరు : ఆత్మకూరు మండలంలోని తూంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే దంప తులు వాకిటి శ్రీహరి లలిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆదిత్య దినవగ్రహ, శిఖర ధ్వజస్తంభం, గ్రామనాభి శిల, బొడ్రాళ్ల,ప్రతిష్టాపన మహెూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర గీత కార్మిక సంఘం చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కే.నాగరాజు గౌడ్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు, తూంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, ఆత్మకూరు మండల మాజీ అధ్యక్షులు రహమతుల్లా, చేన్నయ్య సాగర్, నియోజకవర్గ యూత్ సంఘం నాయకులు తులసిరాజు ,గ్రామ కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో వార్డు పరిశీలన



ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ లోనీ బీసీ కాలనీ ఆరో వార్డును గురువారం మున్సిపల్ చైర్మన్ ,కమిషనర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు లోని పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా తదితర వాటిపై పరిశీలించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని మురికి కాలువలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వార్డ్ కౌన్సిలర్ యా దమ్మ ,మాజి వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, మున్సిపల్ సిబ్బంది,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నరసింహకు జోహార్లు

నవతెలంగాణ - వనపర్తి



కరువు కాటకాలున్న సమయంలో ప్రజలను నిత్యం చైతన్యం చేస్తూ ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి నరసింహా అని, ఆయనకు సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ తరఫున విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని జిల్లా కార్యదర్శి ఎం.డీ జబ్బార్ అన్నారు. నరసింహ 33వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ భూస్వామ్య, పెత్తం దారి వ్యవస్థకు వ్యతిరే కంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో వరుసగా కరువు వచ్చినప్పుడు ప్రజల వైపు ఉండి నరసింహ పని చేశారని గుర్తు చేశారు. మతోన్మాద, దాడులు, ప్రభుత్వ నిర్బంధాలు సైతం లెక్కచేయకుండా నిరంతరం ఎర్రజెండా పక్షాన భూమికోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం ప్రజలను చైతన్యం చేస్తున్న క్రమంలో భూస్వాములు, వర్గ శత్రువులు, నక్సలైట్ల బాంబు దాడిలో నేలకొరిగిన కామ్రేడ్ నరసింహ నేలకొరకడం బాధాకరమన్నారు. ఆయన 33వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) వనపర్తి జిల్లా కమిటీ పక్షాన విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు ప్రకటించారు.

మొక్కల నిర్వహణ లోపం.. కాగితాలలోనే మొక్కల లెక్క ?



వీపనగండ్ల : తెలంగాణ పచ్చదనంతో అలాదకరంగా మార్చాలని సదుద్దేశంతో గత రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన హరిత కార్యక్రమం నీరు కారుతుంది మొక్కల సంరక్షణ దృష్టి పెట్టాల్సిన అధికారులు పర్యవేక్షణ కొరవరడంతో మొక్కలు మొగ్గ దశలోని భూస్థాపితం అవుతున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మొక్కలు నాటిం చడం వరకు మాత్రమే పరిమితం అవుతున్నారన్న విమర్శ లు వినిపి స్తున్నాయి. మండలంలోని, వీపనగండ్ల నుంచి తూంకుంట వరకు, గోవర్ధనగిరి నుంచి రంగవరం వరకు, గోపాల్ దిన్నె నుంచి, రంగవరం, కల్వరాల వరకు,పుల్గర్ చర్ల నుంచి శ్రీరంగాపూర్ వరకు, వీపనగండ్ల నుంచి వల్లభా పురం తండా, తుంకుంట నుంచి బొల్లారం వరకు పలు గ్రామాల్లో మొక్కలు ఎండిపోవడం జరుగుతుంది. ప్రభుత్వం మాత్రం ప్రతి సంవత్సరం టార్గెట్ తీసుకొని మొక్కలు నాటించడం జరుగుతుంది. వీపనగండ్ల 14 గ్రామ పంచాయతీలో గత సంవత్సరం సుమారు సుమారు 70000 మొక్కలు నాటక దాంట్లో దాంట్లో 30,000 మొక్కలు ఎండిపో యినట్లు అధికారులు పేర్కొం టున్నారు. ఇంకొక గ్రామ పంచా యతీకి లక్ష రూపాయలు పైగా ఖర్చు అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ సంవత్సరం కూడా లక్ష మొక్కలు పెంచడానికి లక్ష్యం పెట్టుకుంది. నర్సరీలో ఒక మొక్క పెంచడానికి ఎనిమిది నుంచి ,పది రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. గత రెండు, మూడు సంవత్సరాల క్రితం రోడ్ల పక్కన ఇరువైపులా మొక్కలు నాటిన మొక్కలు మాత్రమే కొన్ని గ్రామాల్లో పెరిగి పెద్ద అయ్యాయి. గ్రామాలలో మొక్కలు నాటినట్లు లెక్కలు కాగితాలకే పరిమితం అవుతున్నట్లు సర్కారు లక్ష్యం నెరవడం నెరవేరడం లేదని, మొక్కల పేరుతో, పెంపకానికి ,నిర్వహణకు లక్షల నిధులు అవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు మాత్రం రోడ్ల పక్కన నాటిన మొక్కలు, పశువులు, మేకలు తింటున్నాయని, కొంతమంది రైతులు పంట పొలాలకు నీడ వస్తుందని తీసివేయడం జరుగుతుందని అంటున్నారు. నర్సరీ నిర్వహణ నిర్లక్ష్య ప్రభావం మొక్కల పెంపకంపై పడిందని, సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపం అనేక నిధులు దుర్వినియోగం అవుతున్నాయని వాటి నిర్వహణ బాధ్యత గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శులకు అప్పగించిన ప్రయోజనం లేదని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఒక్కో మొక్కకు పెంచేందుకు ప్రభుత్వం దాదాపు రూ. 10 రూపాయలు పైగా నిధులు వెచ్చిస్తున్న నర్సరీలో పెరుగుతున్న మొక్కలకు నాటుతున్న వాటికి పొంతన ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో వెయ్యి ముక్కలకు ఒక వాచర్ ఉండేదని, ప్రస్తుతం 2000 మొక్కలకు ఒక వాచర్ నియమించడం తో మొక్కల నిర్వహణ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. వాచర్లు కూడా వంద రోజులు పనిచేసిన వారిని, తీసివేసి మళ్లీ కొత్తవారిని నియమించుకోవడం జరుగుతుంది. రోజు కూలి 100 రూపాయలు మాత్రమే రావడం జరుగుతుందని ఈ కూలి డబ్బులతో కుటుంబ జీవనం కష్ట సాధ్యమవుతుందని ఆ గ్రామాల్లో వాచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనిచేసిన వారికి కూడా నెలల తరబడి డబ్బులు రాకపోవడంతో బంద్ చేసి ఇతర వ్యవసాయ పనులకు వెళ్తున్నారు. ప్రతిరోజ్లో మొక్కలు నాటిన వాటికి వాచర్లు ఉండడం లేదు వాచర్లు రెగ్యులర్ ఉంటేనే మొక్కలు నాటి వాటి పెంపకం బాగు ఉంటుందని , వారికి కనీస వేతనం ఇచ్చి రెగ్యులర్గా చెట్ల నిర్వహణకు పనికి మాత్రమే వారిని కేటాయిస్తే మొక్కలు ఎండిపోకుండా ఉంటాయని స్థానికులు పేర్కొంటున్నారు. కొన్ని గ్రామాల్లో నాటిన కొంతమంది ప్రజా ప్రతినిధులు రెగ్యులర్ గా నీరు పోసి మొక్కలు పెంచారు, కొన్ని గ్రామాలలో సరిగా నీరు పోయకపోవడంతో మొక్కలు ఎండిపోతున్న పరిస్థితి నెలకొన్నది. గ్రామీణ ప్రాంతంలో మొక్కలు నాటించడంతో పాటు వాటి పెంపకం పై నిఘ గతంలో ఉన్న ఒక కలెక్టర్ మొక్కల పర్యవేక్షణ పై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పనిచేయని అధికారులపై చర్యలు తీసుకునేదని, కానీ పై అధికారుల పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో స్థానిక అధికారులు పరవేక్షణ కో ర వ డిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు నిత్యం పర్యవేక్షణ చేసి మొక్కలు ఎండిపోకుండా మొక్క ల పై ప్రత్యేక దృష్టి సారించాలని మండలప్రజలు కోరుతున్నారు



పర్మినెంట్ చేయాలి..



రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుతున్నారు నాటిన మొక్కలకు నీళ్లు పోసేందుకు వాచర్లను పర్మినెంట్ చేసి రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలి.

వి, కృష్ణయ్య, వ్యవసాయ
కార్మిక సంఘం మండల కార్యదర్శి

రెండు నెలల నుంచి డబ్బులు లేదు..



రోడ్ల పక్కన నాటిన మొక్కలకు నీళ్ల పోయడం, చెట్ల చుట్టూ గడ్డి తొలగించి పాతులు కట్టడం పనులు చేపట్టడం జరుగుతుంది. పని చేసి రెండు నెలలు గడిచిన కూలి డబ్బులు రావడం లేదు.

మోజర్ల, కన్నమ్మ,
సంపత్రావుపల్లి గ్రామం

కూలి డబ్బులు పెంచాలి..



చెట్లకు నీళ్ళు పట్టడం, పాతులు తీయడం వంటి పనులు చేపట్టడానికి రోజు కూలి 180 రూపాయలు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. కూలి డబ్బులు పెంచాలి.

- సుజాత

రైతు మృతి



పెబ్బేరు : పెబ్బేర్ మండలంలోని వై శాఖాపూర్ గ్రామానికి చెందిన రైతు జక్కుల బలరాం వయసు (48) వ్యవసాయ పొలం దగ్గర మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బలరాం గత 19వ తేదీన తన వ్యవసాయ పొలం దగ్గర తను సాగు చేసిన పంట పొలానికి పురుగు మందుల పిచికారి చేస్తూ అకస్మాత్తుగా అక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులు దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు., వ్యవసాయ పొలంలో క్రిమిసంహారక మం దులు స్ప్రే చేస్తూ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు గుర్తించిఇంటికి తీసుకొచ్చే లోపు అతడు మృతి చెందినట్లు తెలిపారు.

ప్రతిభావంతుడుకి సన్మానం



ఆత్మకూరు : మండల పరిధిలోని నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాగనూరు మండలం కొల్పూరు గ్రామానికి చెందిన లింగప్ప ప్యారా అథ్లెటిక్ రాష్ట్రస్థాయి 100,400, మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినందుకు గాను లింగప్ప ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని పథకాలు సాధించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కొల్పూర్ గ్రామ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వార్షిక పరీక్షలకు భయపడొద్దు

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్



వనపర్తి : పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే భయపడాల్సిన అవసరం లేదని, చదు వుకున్న విషయాలను అత్యుత్తమంగా రాసేం దుకు ప్రయత్నం చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)సంచిత్ గంగ్వార్ ఉద్బోధి ంచారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఎం.బి గార్డెన్స్ లో ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువు కుంటున్న పదో తరగతి ఎస్సీ, ఎస్టీ, బీ. సీ. విద్యార్థులకు ప్రేరణ, పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. అన్ని సబ్జె క్టులపై నిపుణులతో ప్రేరణ తరగ తులు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విద్యార్థులకు పరీక్షల పట్ల మానసిక సంసిద్ధత ధైర్యాన్ని నింపారు. విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే అనవసర ఆందోళన పడుతుంటారని ఆందోళన వల్ల చదువుకున్నది సైతం పరీక్ష రాసే సమయంలో మరచిపోయే ప్రమాదం ఉంటుం దన్నారు. అందు వల్ల భయాన్ని వీడి చదువుకున్న వాటిని బాగా రాసేవిధంగ ప్రయత్నం చేయాలని సూచించారు.తద్వారా పదోతరగతిలో మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు.విద్యార్థు లందరూ బోర్డు పరీక్షల్లో పదికి పది సాధించాలని సూచించారు. పరీక్షలు అంటే విద్యార్థులకు భయం ఉండకూడదని,ఆత్మవిశ్వాసంతో పరీ క్షలు రాయాలని చెప్పారు.ఈకార్య క్రమంలో బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, డీటీడీఓ ఎం. శ్రీనివా సులు, ఇం పాక్ట్ రవీంద్రధీర, ఉపాధ్యా య నిపుణులు శ్రీని వాసులు, నాగరా జు,గోవర్ధన్,మధుసూదన్, శ్రీనివాస మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నరసింహ 33 వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి గ్రామంలో ఘనంగా నరసింహ 33 వర్ధంతి వేడుకలను సీపీఐ(ఎం) కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. వీపనగండ్ల సీపీఐ(ఎం) కార్యాలయంలో నరసింహ చిత్రపటానికి మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, గోవర్ధనగిరి లో సీపీఐ(ఎం) కార్యాలయంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సభ్యులు మహబూబ్ పాషా, పార్టీ సీనియర్ నాయకులు పెద్ద కాజా పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసింహ చదువుతోపాటు క్రీడల లో ఉండేవారని, విద్యార్థి ఉద్యమం బలోపేతం కోసం, ఉమ్మడి జిల్లాలో కరువు సంభవించినప్పుడు అంబలి కేంద్రాలు నిర్వహించడం జరిగిందని ఆయన సేవలను కొనియాడారు. భూ పోరాటాల్లో పాల్గొని, ప్రజలను చైతన్యపరిచారని, ఓరువలేని భూస్వాములు మతోన్మాదం నక్సలైట్లు బాంబులతో దాడి చేసి ఆయన చనిపోయినా.. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సీహెచ్ వెంకటయ్య, ఆశన్న, రవి ప్రసాద్ నాయకులు వెంకటేశ్వర గౌడ్ వెంకన్న గౌడ్, వెంకన్న గౌడ్, రామకృష్ణ ,నవీన్ , కూడెల్లి వెంకటేష్, మదగం శ్రీనివాసులు, శంకర్, మేకల వెంకటేష్ పాల్గొన్నారు .

ఎల్ఓసీ మంజూరు

చిన్నంబావి : మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన గోవుల మద్దిలేటి కుమారుడు గోవుల శివకుమార్ కు అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయాని గ్రామ మాజీ సర్పంచ్ జంగ బీచుపల్లి యాదవ్ మంత్రి జూపల్లి దృష్టికి రావడం తో తక్షణమే స్పందించిన మంత్రి రూ.240000/- (రెండు లక్షల నలభై వేల) రూపాయల ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఆపదలో ఆదుకొని ఎల్ఓసీ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కు గోవుల శివకుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ముమ్మరంగా సభ్యత్వ నమోదు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో గురువారం ఉపాధి హామీ కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు మాట్లాడుతూ.. ఉపాధి కూలీల పక్షాన వారి వేతనాలు హక్కులపై వ్యవసాయ కార్మిక సంఘం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. కూలీలు పనిచేసే ప్రదేశంలో తగిన సదుపాయాలు పనిముట్లు కల్పించాలని కూలీలు వేతనాల చెల్లింపులు సకాలంలో చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



పెబ్బేరు : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెబ్బేరు నందు గురువారం స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు ఉపాధ్యా యులుగా, పర్యవేక్షణ అధికారులుగా వ్యవహరించి పాఠశాలను కొనసాగించారు. విద్యార్థులు చాలా చక్కగా బోధనాపకరణములు ఉపయోగించి పాఠ్యాంశాలను బోధించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్ రావ్ ప్రసంగిస్తూ బాల్య దశ నుంచి విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయాలనే ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరిచేందుకు క్రమశిక్షణను పెంపొం దించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం దోహద పడుతుందని విద్యార్థుల్లో ఒక ఆకాంక్షను ఏర్పరుస్తుందని పేర్కొన్నారు. అనంతరం విద్యా ర్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా అభిషేక్ కలెక్టర్ గా రాధాకృష్ణ, డీఈవోగా భాగ్యశ్రీ, డిప్యూటీ ఈవో గా మహిమూద్, ఎంఈఓగా ప్రశాంత్ వ్యవహరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు ఉపాధ్యాయ బృందం మద్దిలేటి, వరప్రసాదరావు, కృష్ణయ్య శ్రీవిద్య, శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి, లక్ష్మి ప్రసన్న, బాలరాజు, బీసన్న, అరుణకుమారి, వెంకటరమణమ్మ , పుష్పకుమారి,నాగేంద్రం, మౌనిక,అనురాధ, రామకృష్ణ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. నాయకులు

చిన్నంబావి : మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి జూపల్లి అనుచరులు చిన్నంబావి మండల పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజినీర్ మెహెర్ తేజా ఆహ్వానం మేరకు.. గురువారం అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గంలో శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో జరిగిన మెహెర్ తేజా మాధవిల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి సుఖ సంతోషాలతో నూతన దంపత్య జీవితం కొనసాగాలని ఆశీర్వదించిన మంత్రిజూపల్లి కృష్ణారావు అనుచరులు పెబ్బేటి రాంచంద్రారెడ్డి ఈటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్ జంగ బిచుపల్లి యాదవ్ పసుపుల రంజిత్ కుమార్ సురేందర్ సింగ్ వడ్డెమాన్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌డబ్ల్యూఎస్‌లో అంతులేని అవినీతి....?

- త్రాగునీరు సరఫరాపై అధికారుల పర్యవేక్షణ కరువు

నవతెలంగాణ-అచ్చంపేట

రూరల్ సప్లై వాటర్ శానిటేషన్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు పరిపాలన విధానంపైన నిర్లక్ష్యం చూపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన వాటర్ ట్యాంకులను కనీసం 15రోజులకోసారి కూడా శుభ్రం చేయడం లేదు. కొన్ని పల్లెల్లో వాటర్ ట్యాంకులు పగుళ్ల వచ్చి నీరు లీకేజ్ అవుతున్నాయి. ఈ సమస్య అధికంగా దాదాపు అన్ని గ్రామాల్లో కనిపిస్తుంది. ఇప్పటికే వేసవి ప్రభావితం కనబడుతుంది. నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రణాళికలు రూపొందించడంలో విఫలమయ్యారు. మిషన్ భగీరథ పథకం ద్వారా అన్ని గ్రామాలకు త్రాగునీరు సరఫరా చేస్తున్నామని అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవానికి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఎక్కడ కూడా గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనివల్ల కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా అయ్యింది. దీంతో అధికారులు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు లబ్ది పొందారని ప్రజలు చర్చించుకుంటున్నారు.



24న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

- కలెక్టర్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

పాఠశాలల స్థాయి నుండే విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్, సైబర్ పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 24న 8, 9వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు. లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న 8, 9వ తరగతి విద్యార్థులకు 'రాత్రికి రాత్రే నేను మిలినియర్‌గా మారితే ఆ డబ్బులను ఎలా వినియోగిస్తారు.' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. పొదుపు, చక్రవడ్డీ యొక్క శక్తి పెంపు అవగాహనకై స్లోగన్ పోటీలను నిర్వహించాలన్నారు. డిజిటల్, సైబర్ పరిశుభ్రతపై పోస్టర్ కాంపిటీషన్లను ఈ నెల 24న నిర్వహించి, ప్రతి పాఠశాల నుండి అత్యుత్తమమైన వ్యాసరచన, స్లొగన్స్, పోస్టర్‌ను ఎంపిక చేసి అదే రోజు సాయంత్రం 5గంటలలోగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డికి అందజేయాలని కలెక్టర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

యాదవ కార్పొరేషన్‌ను అమలు చేయాలి

- జిల్లా అధ్యక్షులు కుందేళ్ళ శంకర్ యాదవ్

నవతెలంగాణ-ఉప్పునుంతల



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో యాదవులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీని ఇచ్చింది ఇచ్చిన హామీని త్వరలోనే అమలు చేయాలని లేదంటే జిల్లా కేంద్రాల్లో, నియోజకవర్గల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతా మని యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కుందేళ్ళ శంకర్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు దిశగా ఊసే లేదని వెంటనే ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. అదేవిధంగా వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో రూ.10వేల కోట్లు కేటాయించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం యాదవులకు గొర్రెల పంపిణీ స్కీంను ఏర్పాటు చేసి మొదటి విడతలో సగం సగం పంపిణీ చేసి రెండవ విడత పంపిణీ విషయంలో చేతులెత్తేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న కాస్త స్కీంను కూడా ఎత్తేశారన్నారు. కాబట్టి యాదవులు ఆర్థికంగా ఎదగాలంటే గొర్రెల స్కీంను మళ్లీ ఏర్పాటు చేసి యూనిట్ ధర ప్రకారం నగదు బదిలీ పథకాన్ని అమలుపరచి లబ్ధిదారుని అకౌంట్లో డబ్బులు వేసే విధంగా ఆలోచించాలన్నారు. ఈ విధానం వల్ల రీసైక్లింగ్, దళారీ వ్యవస్థను అరికట్టవచ్చని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ స్కీం వల్ల లబ్ధిదారులు చాలా వరకు దళారి వ్యవస్థ వల్ల మోసపోయారని ఆయన గుర్తు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అర్హులైన యాదవులకు నామినేటెడ్ పదవులను కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

కత్తెర పురుగు నివారణకు..

విషపు ఏర తయారీపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని చిన్న ముద్దనూరు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయ రావేప్ విద్యార్థులు గురువారం గ్రామ రైతులకు మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు విషపు ఏర తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థినీలు మాట్లాడుతూ మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతి ప్రథమ దశలో తగ్గించడానికి ఎకరాకు 10 కిలోల తవుడు రెండు కిలోల బెల్లం కలిపి మిశ్రమంగా చేసుకుని దీనికి 100 ఎంఎల్ తయోడికార్బ్ రసాయనాన్ని కలిపి ఉండలుగా చేసుకుని మొక్కజొన్న చేనులో సాయంత్రం కాలం సమయంలో అక్కడక్కడ వేయడం వలన కత్తెర పురుగు ఉధృతిని తగ్గించవచ్చునని రైతులకు తెలిపారు. అదేవిధంగా ఈ విషపు ఏర కేవలం మొక్కజొన్న పంటలోనే కాకుండా వివిధ పంటలలో వివిధ రసాయనాల తో రకరకాల పురుగుల ఉధృతిని తగ్గించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు తేజస్విని, సమత, లావణ్య అఖిల, అంజలి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల అభ్యున్నతికి కృషి చేయండి

- జిల్లా వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లాకు కొత్తగా వచ్చిన వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కందనూలు నిరంజన్ గురువారం మధ్యాహ్నం ఐడీఓసీలోని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వికలాంగుల అభివృద్ధి, అభ్యున్నతికి తమరు కృషి చేయాలని వారు కోరారు. ముఖ్యంగా జిల్లాల్లో నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నారని బ్యాక్లాగ్ ఉద్యోగాల నోటిఫికేషన్ వచ్చే విధంగా ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని కోరారు.

వికలాంగులకు జీవనోపాధి కొరకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, బ్యాంకులతో సంబంధం లేకుండా లోన్లు మంజూరయ్యే విధంగా కృషి చేయాలన్నారు. త్రీ వీలర్ మోటార్స్ వెహికల్స్ త్వరగా అందజేయాలన్నారు. ఉన్నత చదువులు చదువుతున్న వికలాంగుల విద్యార్థులు కొత్తవారికి కూడా అవకాశాలు కల్పించాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. వికలాంగుల అంతర్జాతీయ దినోత్సవమైన డిసెంబర్ 3, లూయిస్ బ్రెయిలీ జనవరి 4న నిర్వహించాల్సిన అంతర్జాతీయ దినోత్సవాలు ఇంతవరకు నిర్వహించినందున వాటిని నిర్వహించేందుకు తమరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా టౌన్ ప్రెసిడెంట్ భీమ్ సాగర్, సెక్రెటరీ బాలపీరు, జిల్లా నాయకులు రాము, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి రుణాలు ఇవ్వాలి

- జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-కందనూలు



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లాలో యువతకు ఉన్నత విద్యాకై ఎక్కువ శాతం రుణాలు అందించడం ద్వారా యువత ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది వారి బంగారు భవిష్యత్తుకు మైలురాయి అవుతుందన్నారు. రైతులకు పంట రుణాలు, టర్మ్ లోన్‌లు, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రత్యేకించి నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పరిశ్రమలు, డీఆర్‌డీఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్దిదారులకు మంజూరు చేయాలనీ అదనపు కలెక్టర్ కోరారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ ఆయన అన్నారు. బ్యాంకులో దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలని, తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగు రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి నెలకొకసారి లేనిచో రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా బ్యాంకర్స్ బెనిఫిషరీ మీటింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన కోరినారు. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహనా కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగు పరచుకోవాలన్నారు. స్వయం సహాయ క సంఘాలకు పూర్తిస్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలన్నారు. సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయొ ద్దని సూచించారు. ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద విరివిగా రుణాలు అందించాలన్నారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకునే చేతివృత్తుల వారికి సత్వరమే రుణ సదుపాయం కల్పించాలన్నారు.

సమస్యలపై నిర్భయంగా సంప్రదించాలి

-అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్

నవతెలంగాణ-బిజినేపల్లి

జిల్లాలోని మహిళలు, యువతులు, బాలికలు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా షీ-టీమ్ ఇంఛార్జి, అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్ అన్నారు. గురువారం జీపీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల బిజినేపల్లిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్‌లు పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్‌పై అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాలో అవగాహన కల్పించామన్నారు. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ఠ చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు





సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆకతాయులు ప్రేమ పేరుతో అమ్మాయిలకు వెంట పడాలని ప్రయత్నిస్తే వెంటనే నేరుగా షీ-టీమ్ నంబర్‌ను 8712657676, లేదా డయల్ 100కు సమాచారం అందిస్తే పోలీసులు వెంటనే వచ్చి మీ సమస్యను పరిష్కరిస్తారన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, బాలికల సంరక్షణకు మహిళా బృందాలు షీ-టీమ్స్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసి, ప్రతి నిత్యం బాలలు, మహిళల రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తున్నాయన్నారు. జిల్లాలో ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్‌టీసింగ్, పీటీసీఎస్ఓ చట్టాల గురిం చి షీ-టీమ్స్‌తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, గురుకుల హాస్టల్, బస్ స్టాండ్, ఇతర జన సంచార ప్రదేశంలో అవగా హన కార్యక్రమాలను వివిధ ప్రదేశాలలో నిర్వహించి స్టూడెంట్స్‌కి, ప్రజలకి షీ-టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. బస్‌స్టాండ్, కళాశాల, సినిమా హాల్ ఇతర ప్రాంతాలలో క్యూఆర్ కోడ్ గల పోస్టర్స్ అతికించామని, మహిళలకు ఏవైనా సమస్యలు ఎదురైతే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఎక్కడినుంచైన కూడా ఆన్‌లైన్ ద్వారా పిర్యాదు చేయొచ్చని అవగాహన కల్పిస్తున్నామన్నారు. అపరిచిత వ్యక్తులతో, గుర్తు తెలియని వ్యక్తులతో పరిచయం పెంచుకోకుండా జాగ్రతగా ఉండాలన్నారు.

జిల్లాలో తరుచు నేరాలు జరిగే ప్రదేశాలను హాట్ స్పాట్‌లంటారు. జిల్లాలో కొన్ని ప్రదేశాలను హాట్ స్పాట్‌లుగా గుర్తించి ఇట్టి హాట్ స్పాట్‌లను మఫ్టీ డ్రెస్‌లో సందర్శించి ఆకతాయిలను గుర్తించి అనంతరం వారిలో మార్పు కొరకై వారి తల్లిదండ్రుల సమీక్షంలో కౌన్స లింగ్(అవగాహన) కల్పించి వారి తప్పును గ్రహించుకొనేలా వారిలో మార్పు కొరకై కృషి చేస్తామన్నారు. వారిలో సత్ప్రవ ర్తన కలుగని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మన్నారు. కార్యక్రమంలో బిజినేపల్లీ ఎస్సై నాగశేఖర్ రెడ్డి, షీ -టీమ్ ఇంచార్జి, ఏఎస్సై విజయలక్ష్మి, మెంబర్ వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ యశ్వంత్, కవిత,విద్యార్థులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో గుప్తనిధుల వేట ఆగేనా..?

నవతెలంగాణ-అచ్చంపేట



నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో గత ప్రభుత్వం హయాంలో గుప్తనిధుల వేట జోరుగా కొనసాగింది. ప్రతాపరుద్రుని కోట, అటవీ ప్రాంతంలోని పురాతనమైన దేవాలయాలను ధ్వంసం చేసిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. నల్లమలను గుప్త నిధుల తవ్వకాలకు కళ్లెంపడేనా అంటూ నియోజకవర్గంలో చర్చ బలంగా జరుగుతుంది. గతంలో నల్లమల అటవీ ప్రాంతంలో ప్రతాపరుద్రుని కోట, అక్కమ్మ గుహలు, బౌరాపూర్‌లలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగాయి. రాజకీయ జోక్యంతో తాత్కాలిక కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపణలున్నాయి. అయితే మండలాలలో అటవీ ప్రాంతంలో ఉన్న పురాతన దేవాలయంలో గుప్తనిధులు తవ్వుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పదిహేను రోజుల క్రితం కొల్లాపూ ర్ అటవీ ప్రాంతంలో గుప్తనిధుల వేట కొనసాగిందన్న విష యం వార్త కథనాల విషయం అందరికి తెలిసిందే...! కొంత మంది బయటి ప్రాంతం నుండి వచ్చి అటవీ ప్రాంతంలో నివసిస్తున్న వారితో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పరచుకొని అడవి ప్రాంతంలో ఉంటూ.. గుప్తనిధుల తవ్వకాలకు ప్రణాళికలు రూపొందిస్తారని ప్రచారం జరుగుతుంది. వీరికి ఫారెస్ట్ అధికారుల అండదండలు లేకుండా ఎలా అడవిలోకి పోతారనే చర్చ జరుగుతుంది. గుప్తనిధులు తవ్విన తర్వాత బహిర్గతం చేయడం కన్నా ముందు ఏర్పాటు చేసి అనుమతులు లేకుండా అడవిలోకి వెళ్తున్న వారిని పట్టుకొని చర్యలు తీసుకుంటే.. నల్లమలలో గుప్తనిధుల వేటకు బ్రేక్ పడుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ దిశగా ఫారెస్ట్ ఉన్నతాధికారులు ఆలోచన చేయాల్సిన -అవసరం ఎంతైనా ఉంది.

దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలి

- ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యా ర్థులు అన్ని రంగాలలో రాణించి నియోజకవర్గం పేరు ప్రతిష్టను దేశవ్యాప్తంగా తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కోరారు. గురువారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో కళాశాలను అన్ని రంగాలలో అభివృద్ధిపరిచే విధంగా తన వంతు కృషి చేస్తానని వివరించారు. 1964లో ప్రారంభించిన కళాశాల కొంత శిథిలావస్థకు చేరుకుందని త్వరలోనే వాటిని పునర్నిర్మాణం చేపట్టి ముందుకు సాగుతామని విద్యార్థులు విద్యలో రాణించి కళాశాలకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కళాశాల అభివృద్ధి కోసం తన తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కృషి చేశారని, అందువల్లే కొన్ని శిలాఫలకాలపై ఆయన పేరుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటరమణ, ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-పెంట్లవెల్లి

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో గురువారం ఉదయం 8గంటలకు అర్చకులు విశ్వక్సేన ఆరాధన, కలశ స్థాపనం, ధ్వజ రోహణం, బలిహరణం, బేరిపూజ, దేవత ఆహ్వానం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం11.45గంటలకు శ్రీ అలివేలుమంగ సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ప్రారంభమైంది.

ఈ కళ్యా ణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకున్నారు.

అనంతరం స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జంగా జీవన్ కుమార్ ముఖ్య పాత్ర పోషించారు.



నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-కందనూలు

రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యాలయం ఆవరణలో మేడివిజన్ కంటి ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు రిటైర్డ్ ఎంప్లాయిస్ అధ్యక్షులు జె.రామచంద్ర రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

శిబిరంలో కంటి పరీక్ష చేసి అవసరమైన వారికి హైదరాబాద్‌లోని మెడివిజన్ కంటి ఆస్పత్రిలో ఈహెచ్‌ఎస్ స్కీం క్రింద ఉచితంగా ఆపరేషన్ చేసి తిరిగి నాగర్‌కర్నూల్‌కు పంపిస్తామని ఆయన తెలిపారు.

కావున అవసరమైన ఈహెచ్ఎస్ పరిధిలోకి వచ్చే విశ్రాంత ఉద్యోగులు, పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

ఆపరేషన్లు అవసరమైన వారు వారి హెల్త్ కార్డుతో శిబిరానికి హాజరుకావాలని తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గట్టు : మండలకేంద్రంలోని కేజీవీబీ పాఠశాలలో పాఠశాల ఎస్ఓ గోపీనాథ్ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదిలో తోటి విద్యా ర్థులకు పాఠాలు బోధి ంచారు. ప్రిన్సిపాల్ గా స్వాతి, రాధిక ,మండల విద్యాధికారిగా మరియమ్మ, జిల్లా విద్యాధికారిగా ప్రియాంక వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర స్థాయి సమావేశంలో పేట నేతలు



నారాయణపేటటౌన్ : హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) గురు, శుక్రవారాలలో రెండు రోజులపాటు జరు గనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో నారాయణపేట జిల్లా నేతలు జీ.వెంకట్రామరెడ్డి, గోపాల్, బాల్‌రామ్ పాల్గొన్నారు. ప్రభుత్వ విద్య, వైద్యం దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్లమెంటు ఎన్నికలు, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విదానాలు తదితర అంశాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చాయని తెలిపారు. నారాయణపేట జిల్లా రాజకీయ పరిస్థితులు ఈ సమావేశంలో ప్రజెంటేషన్ చేయడం జరిగిందనని తెలి పారు. ఈ సమావేశాలను సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీ.వీ రాఘవులు ప్రారంభించగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తో పాటు సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు వీరయ్య ,నాగయ్య, జ్యోతి, మల్లు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని.. తనిఖీ చేసిన కలెక్టర్

క్రిష్ణా : స్థానిక తహసీల్దార్ కార్యాలయన్ని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యలు పై వచ్చిన దరఖాస్తు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతులు నుంచి వచ్చిన భూ సమస్యల పై ప్రతి దరఖాస్తును వెంటనే పరిష్కరించాలనీ ఆదేశించారు. అదేవిదంగా స్థానికులు ఇంటి నిర్మాణానికి , ఇసుక కోసం కలెక్టర్‌ను అనుమతి కోరగా కలెక్టర్ ఇసుక రవాణా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఇసుక కోనుగోలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. ఎం. కృష్ణ



ఊట్కూర్ : ఢిల్లీ సరిహద్దుల్లో పోరాడుతున్న రైతుల డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణ, నాయకులు సిద్దు , సలీం అన్నారు. గురువారం మండలంలోని బిజ్వార్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నిరసన వ్యక్తం చేసి సాయుధ పోలీసుల బ్లడ్ కాల్పులకు బలహీన యువ రైతు కరణ్ సింగ్‌కు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీ రైతు ఉద్యమంలో యువ రైతు శుభ కరణ్ సింగ్ కాల్చి చంపిన వారిని తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు . గత వారం రోజులుగా ఢిల్లీ సరిహద్దుల్లో కేంద్ర ప్రభుత్వం ఎస్కేయం రైతుల డిమాండ్లను నెరవేర్చాలని నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారన్నారు. మలిదశ రైతు ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ప్రవేశం, అడ్డగించి నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నది టీయర్ గ్యాస్ బులెట్ ప్రయోగించి రైతులపై కాల్పులను జరుపుతున్నదని, ఈ సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. అనేక దఫాలుగా రైతులతో చర్చిస్తామన్న ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేని పరిస్థితిలో కాలయాపన జరుగుతూనే ఉన్నదని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్న తర్వాత రైతులకు లిఖితపూర్వక హామీలు ఇచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ఎమ్మెస్‌పీ చట్టంపై రైతుల డిమాండ్లను ఏ ఒక్కటి పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా రైతులు మరోసారి మలిదశ ఉద్యమాన్ని చేపట్టవలసిన అవసరం వచ్చిందని పేర్కొన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపై పోలీసులు సాయిధబలగాలు నిర్బంధాన్ని ప్రయోగించి రైతు ఉద్యమాన్ని అణచివేసే కుట్రలో భాగంగా కొనసాగుతున్న దమన కాండను ఆపాలని డిమాండ్ చేశారు. చనిపోయిన యువరైతు కుటుంబానికికేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని , తక్షణమే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జీ. వెంకట్‌రెడ్డి , నరసింహ , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెన్నప్ప , కే మల్లేష్ , తిరుపతి , గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫారసులు అమలు చేయలి

- ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్



ఊట్కూర్ : స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని తెలం గాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ వ్యవసా య శాస్త్రవేత్త స్వామినాథన్ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి చేతులు దులుపుకుంటే సరిపోదని స్వామి నాథన్ కమిషన్ చేసిన ముఖ్యమైన సిఫారసులలో ఒకటైన రైతు పండించిన పంటకు ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధర నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. స్వామినాథన్ సిఫారసులు అమలులోకి వచ్చిన నాడే భారతరత్న అవార్డుకు నిజమైన సాకారం లభిస్తుందని పేర్కొన్నారు.

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

- అభినందించిన కరెస్పాండెంట్ అంజిరెడ్డి

ఊట్కూర్ : విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన అబాకస్ పోటీలలో రేడి యంట్ విద్యార్థులు వివిధ విభాగాల్లో విజయదుందుబీ మోగించారు. సీనియర్ వీజువలైజేషన్ విభాగంలో 5 వ తరగతి విద్యార్థిని రేణుక మొదటి స్థానంలో , సీనియర్ లెవెల్ 3 లో 5వ తరగతి కి చెందిన అక్షయ జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో, స్టార్ జూనియర్ లెవెల్ 3 లో 2వ తరగతి కి చెందిన సాక్షి జిల్లా స్థాయి రెండవ స్థానంలో, జూనియర్ లెవెల్ 3 లో 4వ తరగతి కి చెందిన ధనుష్ సింగ్ ఉమ్మడి జిల్లా స్థాయిలో 2వ స్థానం లో నిలిచిన నలుగురు విద్యార్థిని, విద్యార్థులకు 4షీల్డ్‌లతో పాటు సిల్వర్ మెడల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పాఠశాల , మఖ్తల్ పేరును జిల్లాస్థాయిలో నిలబెట్టినట్లు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ అంజిరెడ్డి, ప్రిన్సిపాల్ బాలరాజ్ రెడ్డి, డైరెక్టర్ బాల్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం అభినందించారు.



అఘాయిత్యాలను అరికడదాం

- షీ టీమ్ ఇన్‌చార్జీ, ఏఎస్ఐ శ్రీదేవీ



నారాయణపేటటౌన్ : మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏ ఎస్ ఐ శ్రీ దేవీ పేర్కొన్నారు. గురువారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. షీ టీమ్ ఇన్‌చార్జీ ఏ ఎస్ ఐ శ్రీ దేవీ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని నారాయణ హైస్కూల్లో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహలుతదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోఅవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నారా యణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ, భద్రతకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, ఎలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నెంబర్ 8712670398 కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నెంబర్స్ 1930, 108, 100, 112 లకు ఫోన్ చేసి పోలీసు, తదితర శాఖల యంత్రాంగం సేవలు పొందాలని సూచించారు. మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు శ్రీ దేవి, బాల్‌రాజ్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్ఐ



ఊట్కూర్ : గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి సూచించారు. గురువారం మక్తల్ మండలంలోని పంచదేవ్ పాడు గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల ఉపయోగం, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, బాల కార్మిక వ్యవస్థ, మూఢనమ్మకాలు , రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దొంగతనాల నిర్మూలనకు గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించడం జరుగుతుందని, దొంగలు దొంగతనాలు చేయడానికి భయపడతారన్నారు. అనుమానిత వ్యక్తులను, కొత్త వ్యక్తులను వెంటనే గుర్తించవచ్చని, గ్రామాలలో ప్రధాన చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదని, హెల్మెంట్ , సీట్ బెల్ట్ విధిగా ధరించాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఆధునిక సాంకేతికత పెరుగుదలతో పాటు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తతతోనే సైబర్ నేరాలను నివారించ వచ్చని అన్నారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్ర జలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలన్నారు.కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. పయనించేదెలా..?



నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులకు సంబంధించిన రోడ్డు ఎత్తులో ఉండడంతో శివాజీనగర్ (కిందిగేరి) నుంచి బహార్‌పేటకు వెళ్లడానికి ద్విచక్ర వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది.డ్రైనేజీ పై వేసిన కప్పు ఎత్తుగా ఉండటంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ప్రతిరోజు ఒకరో ఇద్దరో కిందపడి గాయాల పాలవుతున్న సంఘటనలు లేకపోలేదు.డ్రైనేజీ పైకప్పు వద్ద మొర్రం మట్టి వేసి సరిచేయాలని మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని బాహార్‌పేట వీధి ప్రజలు వాపోయారు. కమిషనర్ చొరవ తీసుకొని డ్రైనేజీ పైకప్పు వద్ద వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రైతు బజార్ ప్రారంభం



ధన్వాడ : ప్రతివారం మార్కెట్‌కు వచ్చిన రైతులు ఇబ్బందులు పడుతుండడంతో గురువారం నూతనంగా రైతుబజార్‌ను నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుబజార్‌ను వివిధ గ్రామాల ప్రజలు, చిరువ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు , ఎంపీటీసీ లు తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన విజయసంకల్ప యాత్ర



గట్టు : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేట జిల్లా నుంచి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం వరకు కేంద్ర మంత్రి వర్యులు జీ.కిషన్‌రెడ్డి చేపట్టిన విజయ సంకల్ప యాత్ర గురువారం కొనసాగింది.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం నారాయణపేట జిల్లాలో యాత్ర ప్రారంభం నుంచి రెండవరోజు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంవరకు ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు తెలుపు తున్నందున మందకృష్ణ ఆదేశాలను ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి జంగయ్య, జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి గూట విజయ్ మాదిగతో పాటుగా విజయసంకల్పయాత్రలోపాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల ఎమ్మా ర్పీఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ సామేలు, బిజ్వారం తిరుమలేష్, అశోక్‌ల తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి

- శ్రీమాన్‌విజయరాజ తిలక్ సూరేశ్వర్‌జీ



క్రిష్ణా : ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని శ్రీమాన్ విజయరాజ తిలక్ సూరేశ్వర్‌జీ అన్నారు. గురువారం మండలంలోని కున్సీ గ్రామ శివారులో వెలసిన జైన మందిరంలో పార్శ్వనాథ్ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభోగంగా నిర్వహి ంచారు. మన్మోహన్ పర్శ్వనాథ్ తీర్థ ధమామంది రంలో శ్రీమాన్ విజయరాజ తిలక్ సూరేశ్వర్‌జీ అధ్వ ర్యంలో గురువారం ప్రాణ ప్రతిష్ఠపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ కల్మషం లేకుండా మీ ఆత్మలను కళ్యాణ చేసుకోవాలని , మంచి మార్గంలో నడవాలని సందేశమిచ్చారు. పార్శ్వనాథ్ భగవాన్ ప్రాణ ప్రతిష్ఠాపనలో మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఆయనసతీమణి లలిత, పార్శ్వనాథ్ భగవాన్‌ను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు షార్టి కుమార్ డోకా, సభ్యులు ఎమ్మెల్యే దంపతులకు పూలమాల, శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి జైన భక్తులు తరలి వచ్చి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుమార్ ధోక భరత్ కుమార్ , గ్రామస్తులు సిద్ధప్ప మాస్టర్, శివరాజప్ప సౌకర, మాజీ సర్పంచ్ సోమశేఖర్ గౌడ్, మజ్జిగ సురేశ్ ,నాయకులు రాజప్ప గౌడ, ఆంజనేయులు గౌడ్, సిద్ధప్ప మాస్టర్, శివరజప్ప సౌకార్, పల్లే సురేష్, వీరేంద్ర పాటిల్, లక్ష్మినారాయణ గౌడ్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



గట్టు : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు గట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి గ్రామ శివారులోని వాగులో అదే గ్రామానికి చెందిన పాలెం ఈరన్న అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రాగా గురువారం గట్టు పోలీస్ సిబ్బంది, కాని స్టేబుల్ నరసింహులు, కృష్ణయ్య పెట్రోలింగ్ చేస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పాలెం ఈరన్నను పట్టుకోని విచారించగా సరైన పత్రాలు చూపాకపోవడంతో పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్ కు తరలించారు. డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆగ్రో ట్రేడర్స్ ప్రారంభం

గట్టు : మండలంలోని బల్గేర మాచర్ల రోడ్ వద్ద నూతనంగా రాజా ఆగ్రో ట్రేడర్స్, ఇందువాసి గ్రామంలో మంజునాథ ప్రథమ చికిత్స కేంద్రాన్ని జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, రాము, రాజు నాయుడు, నల్ల రెడ్డి, సామేలు, బాసు , ఆర్ఎంపీ డాక్టర్స్ రమేష్ , నాగరాజు, నర్సప్ప, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి





కోస్గి : తమ వ్యవసాయ పొలానికి నీరు పారబెట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని బిజ్జరం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు బాధితుల కథనం మేరకు బిజ్జారం గ్రామనికి చెందిన అప్పగారి అనంతయ్య పెద్ద కుమారుడు శివ కుమార్(19) తమ వ్యవసాయ పొలానికి నీరు పారబెట్టేందుకు గురువారం తెల్లవారుజామున వెళ్లాడు. స్టార్టర్ ను ఆన్ చేసే క్రమంలో విద్యుత్ షాకుక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. సమీప పొలాల వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబసభ్యులు సంఘటన స్థలంలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. శివ కుమార్ డిగ్రీ మొదటి సంవత్సరం ఎంవీఎస్ కాలేజీలో చదువు తున్నాడు. తండ్రి , అయ్యా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.